

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనర్  జీ. సుధీర్ బాబు శుక్రవారం రాత్రి ఉప్పల్ ఎక్స్ రోడ్స్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించారు. వాహనాల సజావుగా కదలిక, ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు.



వర్షాల కారణంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శుక్రవారం రాత్రి ఉప్పల్ రింగ్ రోడ్‌లో ట్రాఫిక్‌ను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ట్రాఫిక్ డీసీపీ మనోహర్, పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.

- దిశ, ఉప్పల్



ఉప్పల్ రింగురోడ్డులో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న
రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

# ట్రాఫిక్‌ను నియంత్రించిన రాచకొండ సీపీ

**ఉప్పల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి):** ఉప్పల్ రింగురోడ్డులో రాచకండ పోలీస్ బాస్ స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రించారు. శుక్రవారం రాత్రి వర్షం కురుస్తుండడంతో అటుగా వచ్చిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉప్పల్ రింగురోడ్డులో కారు దిగి ట్రాఫిక్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం కిందిస్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. స్వయంగా పోలీస్ బాసే తన కారు దిగి ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షించడంపై ప్రయాణికుల్లో చర్చానీయాంశంగా మారింది.

# వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలి



పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఉప్పల్: వర్షాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు సూచించారు. సీపీ క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం రాత్రి ఉప్పల్ రింగురోడ్డుకు సీపీ విచ్చేసి ట్రాఫిక్ తీరును స్వయంగా పర్యవేక్షించారు.